RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 335 | మంగళవారం 17 మార్చి 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## అన్నీ అవాస్తవాలు, గందరగోళ మాటలు..

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్(తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ...గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు

వివరాలు 2లో..



## పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్.. ఎప్పుడైనా వెళ్తా, ఎప్పుడైనా వస్తా: రాజాసింగ్

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్( అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలోకి వెళ్లి బీజేపీ ఎమ్మెల్యేలతో కాసేపు ముచ్చటించారు. బీజేపీ ఎమ్మెల్యేలు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి కార్యాలయంలో కూర్చున్న రాజాసింగ్..



2లో..

## రైతుల సమస్యలు పట్టించుకోరా..

మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..

తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..

కాంగ్రెస్ సర్కార్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

# ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ

- ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన
- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించాం
- ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు
- తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్



వార్త 2లో

## రాహుల్ బంధు కాదు.. రైతుబంధు కావాలి

అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల చట్టబద్ధతపై పోరాడుతాం

అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ నేతలు నివాళులు

మాజీ మంత్రి కేటీఆర్

2



గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌కు చేరుకున్నారు.



2

## స్టాలిన్ పాలనలో మహిళలకు భద్రత లేదు: నటి గౌతమి



## మొయినాబాద్ డ్రగ్స్ కేసు: రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..

2

రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ప్రాంతంలో జరిగిన ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ కేసులో జరిగిన పరిణామాలు, డ్రగ్స్ వినియోగం, రక్త పరీక్షల ఫలితాలు, పార్టీలో పాల్గొన్నవారి వివరాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుకు సంబంధించిన పోలీసుల రిమాండ్ రిపోర్టులో పలు కీలక అంశాలు బయటపడ్డాయి.

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ..

### అధికారులకు కీలక ఆదేశాలు



హైదరాబాద్,

నగరంలోని పలు ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఈరోజు(సోమవారం) ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గోషామహల్, కార్వాన్ ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టిన ఆయన.. అభివృద్ధి పనులు, రోడ్లు, శానిటేషన్ విషయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. భగత్‌సింగ్ జంక్షన్ దగ్గర అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. తక్షణమే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అధికారులకు కమిషనర్ సూచించారు. ప్రజలకు రాకపోకలు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పరిసరాల్లో ఆక్రమణలను గుర్తించిన కమిషనర్.. వాటిని వెంటనే తొలగించాలని సూచనలు జారీ చేశారు. జియాగూడ 100 ఫీట్ రోడ్డు వద్ద శానిటేషన్ పరిస్థితులు, రోడ్డు అభివృద్ధి పనులను సమీక్షించారు. అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలు ఇచ్చారు.



## ఎమ్మెల్యేలు, ఎంపీలు డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలి: అనిరుధ్ రెడ్డి

పూర్తి 2లో

అన్వేషనేత్రం

# రైతుల సమస్యలు పట్టించుకోరా..

### మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం

### మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..

### తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..

### కాంగ్రెస్ సర్కార్‌పై జీవన్‌రెడ్డి ఫైర్

**జగిత్యాల, అన్వేషనేత్రం ప్రతినిధి**

అన్నదాతల సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్న పంట కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆగ్రహించారు. రైతుల పంటకు తగిన ధర దక్కకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మొక్కజొన్నను మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రైతులతో కలిసి కలెక్టరేట్‌కు భారీ ర్యాలీ..**

జగిత్యాల పట్టణంలో రైతులు ఈరోజు(సోమవారం) పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జీవన్‌రెడ్డి నాయకత్వం వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మొక్కజొన్న రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలపడానికి కలెక్టరేట్‌కు తరలివచ్చారు. రైతుల చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తమ ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడారు. మొక్కజొన్న పంటకు తగిన ధర ఇవ్వాలని, వెంటనే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

**కొనుగోళ్లలో జాప్యం చేస్తున్న ప్రభుత్వం..**

మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని జీవన్‌రెడ్డి ధ్వజమెత్తారు. రైతులు పంట పండించి మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదని ఫైర్ అయ్యారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు మధ్యవర్తుల చేతిలో నష్టపోతున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుంచి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేయాలి..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో మంచి వ్యవస్థ ఉండేదని జీవన్‌రెడ్డి ప్రస్తావించారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేసేవారని గుర్తుచేశారు. అలాగే గత పదేళ్లలో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరిగినట్లు తెలిపారు. అయితే కాంగ్రెస్ సర్కార్‌లో ప్రస్తుతం ఆ విధానం సరిగా అమలు కావట్లేదని విమర్శించారు. ప్రభుత్వం మళ్లీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభిస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

**తీవ్ర నష్టాల్లో మొక్కజొన్న రైతులు..**

జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కజొన్న సాగు జరుగుతుందని జీవన్‌రెడ్డి తెలిపారు. అయితే ఈసారి పంటకు సరైన ధర లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పంటను పండించడానికి రైతులు ఎరువులు, విత్తనాలు, నీటి ఖర్చుల కోసం అప్పులు చేసి సాగు చేస్తారని, కానీ మార్కెట్లో ధరలు తక్కువగా ఉండటంతో వారికి పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు తమ పంటను నిల్వ చేయలేక తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

**మద్దతు ధర ఇవ్వాలి..**

ప్రభుత్వం మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పండించిన పంటకు కనీస ధర లభించకపోతే రైతన్నలు ఆర్థికంగా కుంగిపోతారని తెలిపారు. అన్నదాతల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతన్నల నుంచి నేరుగా మొక్కజొన్న కొనాలని ప్రభుత్వాన్ని జీవన్ రెడ్డి కోరారు.

# అన్నీ అవాస్తవాలు, గందరగోళ మాటలు..

### గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే

**హైదరాబాద్,అన్వేషనేత్రం ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్(తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ...గవర్నర్ ప్రసంగంలో ప్రజలకు ఇచ్చిన హామీల గురించి ఎలాంటి ప్రస్తావన లేదని అన్నారు. రైతుల ఇబ్బందులు, ఉద్యోగాల భర్తీ గురించి లేదని, ఉద్యోగుల సమస్యలపై ప్రస్తావించలేదని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు గోస పడుతు న్నారని... ఎన్నేళ్లు అయినా వారికి బెనిఫిట్స్ అందడం లేదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన చట్టాలు ఉన్నప్పటికీ వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. బీసీలను పూర్తిగా మోసం చేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు. సబ్ ప్లాన్ ముచ్చటే లేదన్నారు. ప్రభుత్వ అప్పులపై స్పష్టత లేదని తెలిపారు. గవర్నర్‌తో ప్రభుత్వం ఏదైనా మాట్లాడించేటప్పుడు ఆలోచించాలని.. అన్నీ అవాస్తవాలు, గంద రగోళమైన మాటలు మాట్లాడించారని బీజేపీ ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వం విస్మరించినంత మాత్రాన తాము విడిచిపెట్టమని... తెలంగాణ ప్రజల గొంతుకగా బీజేపీ నిలబడి పనిచేస్తుం దన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.అసెంబ్లీలో తెలంగాణ గేయం తర్వాత వందేమాతరం గేయాన్ని ఆలపించకుండా ఎంఐఎం ఎమ్మెల్యేలు బయటకు వెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని అవమానించారని మండిపడ్డారు. ఎంఐఎం ఎమ్మెల్యేల తీరు సిగ్గుచేటన్నారు. వందేమాతరం వినడానికి ఆసక్తి లేకనా? లేక దేశభక్తి లేకపోవడమా అని ప్రశ్నించారు. వందేమాతరం గేయాన్ని అవమానపరిచిన ఎంఐఎం ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు.

# పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్.. ఎప్పుడైనా వెళ్తా, ఎప్పుడైనా వస్తా: రాజాసింగ్

**హైదరాబాద్,**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్( అసెంబ్లీలోని బీజేఎల్పీ కార్యాలయంలోకి వెళ్లి బీజేపీ ఎమ్మెల్యేలతో కాసేపు ముచ్చటించారు. బీజేపీ ఎమ్మెల్యేలు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి కార్యాలయంలో కూర్చున్న రాజాసింగ్.. పార్టీ నిర్ణయాలు, విధి విధానాలపై మరోసారి చర్చించారు. బీజేఎల్పీలోకి వెళ్లడంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... 'పాత ఇళ్లు, పాత ఫ్రెండ్స్.. ఎప్పుడైనా వెళ్తా, ఎప్పుడైనా వస్తా' అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఏ పార్టీలో చేరాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.కొన్ని ఛానల్స్‌లో పార్టీలో చేర్చుకోవాలని బీజేపీ నేతలను రాజాసింగ్ బతిమిలాడుతున్నారని వార్తలు వస్తున్నాయని ఆయన తెలిపారు. అయితే ఎవరు ఎవరిని బతిమిలాడుతున్నారో భవిష్యత్తులో తేలుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వేచ్ఛగా తిరుగుతున్నానని రాజాసింగ్ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని తెలిపారు.

# ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ

### ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్

### ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

### 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు

### రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించాం

### ఆర్‌ఆర్‌ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు

### తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన గవర్నర్

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ఈరోజు(సోమవారం) ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా( ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు




కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు.హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీ నది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఎస్టీపీలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నామని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ(మీవీజు) పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు.తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నాయని గవర్నర్ వెల్లడించారు.ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు.

**సభలో బీఆర్ఎస్ నిరసన**

శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

# రాహుల్ బంధు కాదు.. రైతుబంధు కావాలి

### అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల చట్టబద్ధతపై పోరాడుతాం

### అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ నేతలు నివాళులు

### మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్,**

గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌కు చేరుకున్నారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు కావాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రెండు న్నరేళ్లు గడుస్తున్నా ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. రైతులకు రైతుబంధు ఇవ్వకుండా రాహుల్‌కు వెయ్యి కోట్లు ఇస్తామని అంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలకు మంగళం పాడినట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో మహిళలు, రైతులు.. గ్యారెంటీల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు ఆగకుండా ఇచ్చారని అన్నారు. రాష్ట్రాన్ని అద్భుతంగా కేసీఆర్ తీర్చిదిద్ది అప్పగిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల చట్టబద్ధతపై పోరాటం చేస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసు: రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు..

**హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ ప్రాంతంలో జరిగిన ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు (వీశీఱఅఱఎఏుఱ ఖీఱతీఎ ఎశీబంవ ఐతీబస్త్ర ఝుంవ) తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ కేసులో జరిగిన పరిణామాలు, డ్రగ్స్ వినియోగం, రక్త పరీక్షల ఫలితాలు, పార్టీలో పాల్గొన్నవారి వివరాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుకు సంబంధించిన పోలీసుల రిమాండ్ రిపోర్టులో పలు కీలక అంశాలు బయటపడ్డాయి. ముఖ్యంగా స్విమ్మింగ్ పూల్ దగ్గర డ్రగ్స్‌తో పాటు మద్యం పార్టీ జరిగినట్లు పోలీసులు తమ రిపోర్టులో పేర్కొన్నారు. పార్టీలో పాల్గొన్నవారు లిక్కర్‌తో పాటు డ్రగ్స్ తీసుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నారని చెప్పారు.

**డ్రగ్స్ పార్టీకి ముందుగానే ప్లాన్..**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ పార్టీ ముందుగానే ప్లాన్ చేసినట్లు తెలిపారు. పార్టీలో ఉన్నవాళ్లు లిక్కర్‌తో పాటు డ్రగ్స్ తీసుకున్నట్లు ఒప్పుకున్నారని అన్నారు. మరోసారి ఎర్రగడ్డ ఆస్పత్రిలో అందరికీ రక్తనమునాలతో పరీక్షలు నిర్వహించామని చెప్పారు. రెండోసారి పరీక్షలు చేసిన సమయంలో ఎంపీ పుట్టా మహేశ్ కుమార్‌కి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని అన్నారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడిందని చెప్పారు. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలు కొకైన్ తీసుకున్నట్లుగా రిపోర్టులో




వచ్చిందని వెల్లడించారు. ఫామ్‌హౌస్ డ్రగ్స్ కేసులో మొత్తం ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలిందని పోలీసులు పేర్కొన్నారు.నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవిలకు డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని పోలీసులు వివరించారు. ఈ పార్టీలో మద్యం, కొకైన్ కలుపుకొని తాగారని అన్నారు. పైలట్ రోహిత్ రెడ్డినే వీరందరికి వీకెండ్ డ్రగ్స్ పార్టీ ఏర్పాటు చేశారని తెలిపారు. ఇంకా రిమాండ్ రిపోర్టులో పోలీసులు పలు అంశాలను ప్రస్తావించారు.

# ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు: ముగ్గురు ఎస్ఐలు మృతి

**బెంగళూరు:**

ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ముగ్గురు ఎస్ఐలు మృతి చెందిన సంఘటన కర్నాటక రాష్ట్రం చిత్రదుర్గ ప్రాంతం చెళ్లకెర తాలూకాలోని బెంగళూరు- బళ్లారి జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గంగావతి ప్రాంతానికి చెందిన మంజునాథ్, సింధనూర్‌కు చెందిన అంబరీశ్ బార్గీ, తీర్థహళ్లికి చెందిన సచిన అనే ముగ్గురు పోలీసులు కర్నాటక రిజర్వు పోలీస్ దళంలో ఎస్ఐలుగా విధులు నిర్వహిస్తున్నారు. ముగ్గురు ఎస్ఐలు తన స్నేహితుడిని పెళ్లికి హాజరయ్యేంపదకు కారులో బయలుదేరారు. హగ్గరే గ్రామ శివారులో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టడంతో ముగ్గురు ఎస్ఐలు ఘటనా స్థలంలోనే చనిపోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. చిత్రదుర్గ ఎస్పి రంజిత్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఝార్ఖండ్ కు చెందిన ట్రక్కు తుముకూర్ నుంచి బళ్లారిలోని జిందాల్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# ఎమ్మెల్యేలు, ఎంపీలు డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలి: అనిరుధ్ రెడ్డి

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌పై జరిగిన దాడి, అందులో ఆయనతో పాటు ఏపీకి చెందిన ఓ ఎంపీకి కూడా డ్రగ్స్ టెస్ట్‌లో పాజిటివ్‌గా తేలడం రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నేడు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే మహమ్మారి మూలాలు ఎక్కువగా సినిమా పరిశ్రమలోనే కనిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. అందుకే సినిమాల విడుదలకు ముందే నటీనటులందరికీ డ్రగ్స్ టెస్టులు నిర్వహించాలని, అందులో క్లీన్‌గా ఉంటేనే వారి సినిమాలను థియేటర్లలోకి అనుమతించాలని సంచలన ప్రతిపాదన చేశారు. కేవలం సినీ రంగమే కాదు, ప్రజాప్రతినిధులు కూడా సమాజానికి ఆదర్శంగా ఉండాలని... ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ తప్పనిసరిగా డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్స్ టెస్ట్ చేయించుకోవడానికి నిరాకరించే ఏ ప్రజాప్రతినిధినైనా సరే అసెంబ్లీలోకి అడుగుపెట్టనివ్వకూడదని అన్నారు.

# స్టాలిన్ పాలనలో మహిళలకు భద్రత లేదు: నటి గౌతమి

తమిళనాడులో అధికార డీఎంకే ప్రభుత్వంపై నటి, అన్నాడీఎంకే నేత గౌతమి తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని, వారు అభద్రతాభావంతో ఉన్నారని ఆమె ఆరోపించారు. కోయంబత్తూరులో అన్నాడీఎంకే నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.జయలలిత హయాంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని గౌతమి గుర్తుచేశారు. ఆమె తన చివరి శ్వాస వరకు మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నారని, వారి కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. కానీ, ప్రస్తుత డీఎంకే ప్రభుత్వం మాత్రం మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోందని విమర్శించారు. మహిళలకు భద్రత, గౌరవం కల్పించడంలో స్టాలిన్ సర్కార్ విఫలమైందని ఆమె దుయ్యబట్టారు.విలాతికులం అత్యాచారం, హత్య ఘటనపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించిన తీరును కూడా గౌతమి తప్పుబట్టారు. పోస్టుమార్టం నివేదిక వచ్చాకే మాట్లాడతానని చెప్పడం బాధితురాలి కుటుంబం పట్ల సున్నితత్వం లేకుండా వ్యవహరించడమేనని అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇది భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి మహిళల హక్కుల కోసం సుమారు 28 నెలలుగా పోరాడుతున్నారని ప్రశంసించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ప్రధానంగా డీఎంకే, అన్నాడీఎంకే మధ్యే ఉంటుందని, ఇతర పార్టీల ప్రభావం నామమాత్రమేనని గౌతమి జోస్యం చెప్పారు.

## ఘనంగా నివాళులు





అన్వేషనేత్రం ప్రతినిధి

ఈ రోజు ఉప్పల్ భాగాయత్ లోని వీ్రూా రాష్ట్ర కార్యాలయంలో మహనీయులు మాన్య శ్రీ కాన్షిరాం గారి 92 వ జన్మదినం సందర్భంగా కార్యాలయంలోని వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న గారు మాట్లాడుతూ ఆనాడు దళిత బౌజెనులపై అగ్రకులాలవారు అనేక రకాల ఆగాయిత్యాలు అణిచివేతలకు వ్యతిరేకంగా దళిత బౌజెనుల పక్షాన పోరాడిన మహనీయులు. మహాత్మా జ్యోతి రావ్ పూలే. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్. బాబు జాగ్జీవన్ రామ్ గార్ల స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించుటకు తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దళిత వాది మాన్య శ్రీ కాన్షిరాం గారు అని వారి సేవలను ఈ సందర్బంగా గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్ కుమార్. యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

### -టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరి

### -ఫెడరేషన్ సభ్యులకు ప్రమాద బీమా పత్రాలు అందజేత



**సూర్యాపేట, మార్చి16, అన్వేషనేత్రం :**

విధి నిర్వహణలో ప్రమాదాలకు గురవుతున్న జర్నలిస్టులు తాము అందించే ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరి లు కోరారు. జిల్లాలో ఉన్న జర్నలిస్టులు భవిష్యత్తులో ప్రమాదాల బారిన పడితే ఈ బీమా పథకం ఎంతో ఉపయోగపడుతుందని,తమ యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులకు భరోసాగా ఈ ఇన్సూరెన్స్ బీమా సదుపాయాన్ని ఉచితంగా కల్పిస్తున్నామని అన్నారు. సోమవారం మోతే మండలం టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ,టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ద్వారా సభ్యత్వం తీసుకున్న జర్నలిస్టులందరికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోతె మండల అధ్యక్షులు కలగాని గణేష్, జర్నలిస్టులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేద హాస్పటల్ ను ప్రారంభించిన శాసనసభ్యులుగుంతకండ్ల జగదీశ్ రెడ్డి




**సూర్యాపేట, మార్చ్ 16, అన్వేషనేత్రం :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో గుర్రం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వేద కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి. మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజలకు సేవ చేయాలని పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లకుండా సూర్యాపేటలోని అతి తక్కువ ఖర్చుతో వైద్య సౌకర్యాలు కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.














రుద్రాన్స్ నాయక్ ను ఆశీర్వదించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్–రోజా దంపతుల ఏకైక కుమారుడైన చిరంజీవి ధరావత్ రుద్రాన్స్ నాయక్ ను టి పి సి సి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .

## నాణ్యమైన భోజనం కల్పించకుండా


అన్వేషనేత్రం ప్రతినిధి.

నేడు నలగొండ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాల యిఎం హై స్కూల్ నందు మిడ్ డే మిల్స్ మధ్యాహ్న భోజనంలో కొద్ది నెలల నుండి కోడిగుడ్డు విద్యార్థులకు అందించకుండా నాణ్యమైన భోజనం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద నిరుపేద విద్యార్థుల కోసమే సోమ బుధ మరియు శుక్రవారము రోజున కోడిగుడ్డు పెట్టవలసిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ వారంలో రెండు సార్లు మిస్ చేస్తూ మరి 150 మంది విద్యార్థులు ఉన్నచోట 5 కిలోల పాత్రలో కర్రీస్ చేయడం చాలా దారుణం మిడ్ డే మిల్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు హై స్కూల్ హెడ్మాస్టర్ వంట వారు కుమ్మక్కై విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడం జరుగుతుంది ఇట్టి విషయం పలుమార్లు స్కూల్ హెచ్ఎం గారికి చెప్పగా వారు ఇష్టాను రీతిలో మీరు ఎవరు మమ్మల్ని అడగడానికి మాకు అన్నీ తెలుసు అని నెగలిజెన్స్ గా మాట్లాడడం జరిగింది మరియు మార్చ్ ఆరో తేదీన 2026 ఉదయం ఫస్ట్ పీరియడ్ టైం లో నిరుపేద విద్యార్థులైన వారితో .
1 ట్యాంకర్ల నీళ్లు స్కూల్ అవసరాల పని నిమిత్తం వంట అవసరాలకు మోపిచ్చి చదువు





చెప్పకుండా ప్రభుత్వ అటెండర్లు స్కావెంజర్ చేయాల్సిన పనులు కూడా విద్యార్థులతో బలవంతంగా చేయించడం జరుగుతుంది మరియు జేబీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ అప్లికేబుల్ ప్రధానోపాధ్యాయుడు ప్రేయర్ మీటింగ్ బిఫోర్ రాకుంట వారు ఇష్టానుసారంగా డ్యూటీకి వచ్చి పేద విద్యార్థుల బతుకుతో ఆడుకోవడం జరుగుతుంది ఇది ముమ్మాటికి దౌర్భాగ్యకరం ఎఫ్ ఆర్ ఎస్ అప్లికేబుల్ అవుతున్న ఇన్ టైంలో డ్యూటీ కి రాకుండా ప్రేయర్ బిఫోర్ హాజరు కాకుండా 10 గంటల మధ్యలో డ్యూటీకి హైదరాబాద్ నుండి లేటుగా రావడం వలన పూర్తిగా విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది మధ్యాహ్న భోజనం అవకతవకల మరియు హెడ్మాస్టర్ మరియు డీఈవో గారు స్కూల్ విసిట్ చేయకుండా అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ విద్యార్థుల పొట్ట కొట్టడం దౌర్భాగ్యరం వెంటనే మిడ్ డే మిల్స్ నిర్వహణ ప్రధానోపాధ్యాయుడు పై పిల్లల మిడ్ డే మీల్స్ నాణ్యమైన భోజనం అందించకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని సొంత పనులకు అటెండర్ స్కూల్లో స్కావెంధర్ ఉన్నప్పటికీ విద్యార్థులత మొదటి పిరియడ్ అవర్సు నందు విద్యార్థుల చేత నీళ్లు మోయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడన పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టెల శివకుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరి ప్రశాంత్ సంఘం సలహాదారులు కందుల విజయ్ కుమార్ స్టేట్ పత్రికా నాయకులు ఇరుగంటి శ్యామ్ కుమార్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ స్టీరింగ్ కమిటీ ఆర్టిఐ నాయకులు చిత్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# స్వతంత్ర పాలస్తీనాతోనే!

మరుభూమిగా మారిన గాజాలో ఇప్పుడిప్పుడే ప్రశాంతత నెలకొంటోంది. గాజాలో కాల్పుల విరమణకు సంబంధించి ట్రంప్ ప్రతిపాదించిన 20 అంశాల శాంతి ప్రణాళిక తొలి దశ అమలులోకి రావడంతో స్థానికుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఇరుపక్షాలు బందీలను విడిచిపెట్టడంతో వారి కుటుంబాలతోపాటు ప్రజల్లోనూ కొంత ఉపశమనం కనిపిస్తోంది. పాలస్తీనా భూభాగంపై పశ్చిమ దేశాల మద్దతుతో ఏర్పడిందే ఇజ్రాయిల్. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న గాజాపై అది పాల్పడిన బీభత్సం, విధ్వంసం ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. 67,682 మంది పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో చిన్నారులే 20,179 మంది. 28 వేల మంది మహిళలు, బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇంతటి



మారణహోమానికి, విధ్వంసానికి పాల్పడిన ఇజ్రాయిల్‌కు ప్రధాన మద్దతుదారు అయిన ట్రంప్ శాంతి ప్రతిపాదన ఆధారంగానే హమాస్, ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు అంగీకరించాయి. పరస్పరం బందీలను విడిచిపెట్టాయి. గాజా నుంచి కొంతవరకూ దళాలు వెనక్కి వస్తున్నాయి. అదే సమయంలో ఇజ్రాయిల్ తన పాత బుద్ధి చూపించుకుంది. తాజాగా, మరో తొమ్మిదిమంది పాలస్తీనియన్లను పొట్టనపెట్టుకోవడం దాని ఉన్మాదానికి నిదర్శనం. పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారమైతేనే గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో ప్రశాంతత నెలకొంటుంది. 1967 నాటికి 78 శాతం భూభాగాన్ని ఆధీనంలోకి ఇజ్రాయిల్ తెచ్చుకుంది. కొత్తగా స్వాధీనం చేసుకున్న 22 శాతం భూభాగాన్ని ఖాళీ చేయాలని ఐరాస అనేక తీర్మానాలు చేసిన బుట్టదాఖలు చేసిన చరిత్ర టెల్ అవీవ్‌ది. పాలస్తీనా ప్రజలతో చర్చల అనంతరం

**1993, 1995లో చేసుకున్న ఓస్లో ఒప్పందాల అమలుకూ మోకాలడ్డింది.**

గత రెండేళ్ల మారణహోమంతో ఇజ్రాయిల్ రక్తపిపాసిగా ప్రపంచ ప్రజల మనసుల్లో ముద్రపడిపోయింది. అమెరికా సహా ప్రపంచ దేశాల్లో నిరసనలు పెల్లుబికాయి. ఇంతకాలం వత్తాసు పలికిన పశ్చిమ దేశాలుసైతం స్వతంత్ర పాలస్తీనా పల్లవి అందుకునేంతగా ఒత్తిడి పెరిగిపోయింది. మొదట పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్న ట్రంప్ అందువల్లే శాంతి ప్రణాళిక పల్లవి అందుకున్నారు. ప్రణాళికలో పాలస్తీనా ప్రజల ఆకాంక్ష, ప్రపంచ ప్రజానీకం మద్దతు పొందిన స్వతంత్ర పాలస్తీనాకు ఎటువంటి ప్రాధాన్యత లేకపోవడం దారుణం. తాజా ప్రణాళికపై ప్రపంచ దేశాల నేతల సమక్షంలో ట్రంప్ ఆర్భాటంగా సంతకాలు చేసినా, ఇజ్రాయిల్ ప్రధాని సాకులు చెప్పి ఎగ్గొట్టారు. స్వతంత్ర పాలస్తీనాకు మోకాలడ్డుతున్న ఇజ్రాయిల్%ౌ% తదుపరి ప్రణాళికలను ఎలా అమలు చేస్తుందో చూడాలి. హమాస్ ఇప్పటికీ ప్రజల్లోనే ఉంది. ఇజ్రాయిల్ వైఖరి చూస్తే దాని మారణహోమం ఆగినా, ముగియలేదనేది స్పష్టం. మధ్య ప్రాచ్యం అంతా ఇజ్రాయిల్ రేపిన మంటలే! తనపై దాడులపై ఖతార్ కన్నెర్ర చేయడంతో నెతన్యాహుతో ట్రంప్ క్షమాపణ చెప్పించాల్సి వచ్చింది. అమెరికాతో మిత్రదేశాలుగా ఉన్న ఇతర దేశాలు తమ భద్రతపై ఆందోళనతో ఉన్నాయి. 'ఆకాశం నిర్మలంగా ఉంది. తుపాకులు మూగబోయాయి. సైరన్లు ఆగిపోయాయి. ఎట్టకేలకు ప్రశాంతంగా ఉన్న పవిత్ర భూమిలో సూర్యుడు ఉదయించాడు'%ౌ% అంటూ ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ట్రంప్ చేసిన ప్రసంగాన్ని అక్కడి ఎంపీలే అడ్డుకున్నారు. స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు చేయాల్సిందేనని ప్లకార్డులు చూపారు. ఇన్నేళ్లు రక్తపాతాన్ని స్పాన్సర్ చేసి ఇప్పుడు శాంతి వచనాలు చెబుతున్న ట్రంప్%ౌ% ఇకనైనా పక్షపాతంతో కాకుండా స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు బాటలు వేస్తేనే%ౌ% శాంతి నెలకొంటుంది. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాల్లా%ౌ% తుంగలో తొక్కకుండా ఇజ్రాయిల్‌ను అడ్డుకోవాల్సిన బాధ్యత అమెరికాదే. మరోసారి దూకుడుకు, దురాక్రమణకు పాల్పడకుండా నివారించేలా ఒత్తిడి చేయాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజంపైనా ఉంది. పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు స్వస్తి చెప్పి, ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాలను అమలు చేయాల్సిన బాధ్యత ఇజ్రాయిల్‌ది. 1967కి ముందునాటి సరిహద్దుల ప్రాతిపదికన జెరూసలేం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటైతేనే న్యాయమైన, శాశ్వతమైన శాంతి నెలకొంటుంది.

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

ముంబయి :

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.




# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ అలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ముఎ% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**


## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి :

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.






విద్యుత్ వినియోగంలో తెలంగాణ సరికొత్త రికార్డు
ఒక్కరోజే 341.08 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా
18,228 మెగావాట్ల గరిష్ట డిమాండ్‌ను విజయవంతంగా తట్టుకున్న విద్యుత్ సంస్థలు
గత రికార్డులను అధిగమించిన విద్యుత్ వినియోగం
విద్యుత్ సిబ్బందిని అభినందించిన
లి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు

# తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఇంటి పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం మేడి పాపయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు



అన్వేషనేత్రం ప్రతినిధి

ఈరోజు ఉదయం 12 గంటల సమయంలో తుంగతుర్తి శాసనసభ్యులు బోడుప్పల్లో ఉన్నటువంటి నివాసంపై కోడిగుడ్లు టమాటాలు రాళ్లతోటి విసరడంపై ఎమ్మెల్యే గారి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురైనారు ఎమ్మెల్యే గారి కుటుంబం పై అనుచిత వాక్యాలు చేస్తూ బూతులు తిడుతూ జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేసుకుంటూ అల్లరి చేసిన అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఈ దాడికి బండి సంజయ్ కేంద్ర సహాయక శాఖ మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు నైతిక బాధ్యత వహించాలి ఎమ్మెల్యే పైనే దాడి చేయడానికి మతోన్మాదులు రావడం అంటే మామూలు వ్యక్తులపై ఇంకా ఏ రకంగా భయభ్రాంతులకు గురి చేస్తారని ఇది నిదర్శనం అసలు సిసలైన హిందువులం మేము ఈ సమాజానికి ఎంతో సేవ చేసినటువంటి ఉత్పత్తి కులాలు ఈ కులాలపై దాడి చేయడం అంటే నీ బీజేపీ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులు ఉంటాయా ఎమ్మెల్యే గారు చెప్పిన మాటలలో ఎలాంటి తప్పు ఉందో బహిరంగ చర్చకు రండి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు వస్తాడా లేక కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వస్తాడా మీరే టైం చెప్పండి మేము రావడానికి సంప్త్ర ఎమ్మెల్యే గారు అసెంబ్లీకి వెళ్ళింది గమనించి దొంగ సాటున రాళ్లు గుడ్లు టమాటాలతో దాడి చేయడం ఇది అంద చర్య నిజంగానే దాడి చేయడానికి రావాలని చూస్తే టైం చెప్పండి ప్లేస్ చెప్పండి మేము కూడా ప్రతి దాడికి సిద్ధమైథం 24 గంటలలో బండి సంజయ్ మా తుంగతుర్తి ఎమ్మెల్యేకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి ఈరోజు దాడి వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి తక్షణమే అరెస్టు చేయాలి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నేడి పాపయ్య మాదిగ డిమాండ్ చేసినారు జై భీమ్ జై మాదిగ

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్ ఇంటి పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ



అన్వేషనేత్రం ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఈరోజు 12 గంటల ప్రాంతంలో హైదరాబాద్ బోడుప్పల్ లోనే తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు అసెంబ్లీకి వెళ్లిన సమయం చూసుకొని బిజెపి బిజెవైఎం కొంతమంది వ్యక్తులు ఎమ్మెల్యే ఇంటిపై కోడిగుడ్లతో రాళ్లతో దాడి చేసి ఇంట్లో ఉన్న ఆడవాళ్లను బయ భ్రాంతులకు గురి చేసినారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు నైతిక బాధ్యత వహించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి భయభ్రాంతులకు భయపడే జాతి మాదిగ జాతి కాదు. హిందూ మతం పేరుతో దళితులపై దాడి చేయడం ఏ గ్రంథంలో ఉన్నదో బండి సంజయ్ మాట్లాడాలి తెలంగాణలో అధికారం కోసం నీ ఇష్టం వచ్చినట్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే దళిత సంఘాలన్నీ కోదాడలో అడ్డుకున్న సంఘటన రాష్ట్ర మొత్తం తెలుసు మందుల సామిల్ ఇంటిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలి సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనుక జానయ్య మాదిగ దుబ్బ రమేష్ మాదిగ జిల్లా నాయకులు వేదాస్ నిర్మయ క్రాంతి మస్తాల క్రాంతి లక్కపాక శ్రీను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమ పథకాల నిర్లక్ష్యంపై దళిత మంత్రులు నోరు విప్పాలి దళితరత్న కోంద్ర ఎల్లయ్య మాదిగ

ఈరోజు వీ౹రాూ ముఖ్య కార్యకర్తల సమావేశం వీ౹రాూ జిల్లా కార్యదర్శి ఇరుగు భాస్కర్ అధ్యక్షతన నేరడ గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమానికి వీ౹రాూ జాతీయ కార్యదర్శి కోంద్ర ఎల్లయ్య మాదిగ పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి దళిత కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం పథకం క్రింద 12,00,000 ( లక్షల రూపాయలు)



ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పాటు అయి 2 1/2 ( సంవత్సరాలు) అయినా ఆ ఊసే ఎత్తకపోవడం మాదిగలు యావత్ దళిత జాతిని మొత్తం మోసం చేశారని అందుకు నిరసనగా ఈనెల 30వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించదలచినాము.

వీ౹రాూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న,వీ౹రాూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ గార్ల నాయకత్వంలో దళితుల సంక్షేమం కొరకు మాట్లాడవలసిన దళిత మంత్రులు ముఖ్యమంత్రి పై ఒత్తిడి తీసుకువచ్చి జాతి అభివృద్ధికి పాటుపడాలని ప్రతి మీటింగ్ లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దళితులకు నాకు చాలా అభినాభావ సంబంధాలు ఉన్నాయని వేదికల మీద చెబుతూ దళితులను మోసం చేస్తున్నారని. తెలంగాణలో అత్యధికంగా ఉన్న దళితుల ఓట్లను వేసుకొని గద్దెనెక్కిన రేవంత్ గారు దళిత జాతి మొత్తాన్ని నట్టేట ముంచారని ౹ాజ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిధులు ఇవ్వకుండ ఖాళీ సంచి మాత్రమే ఉంచారని ౹ాజ కార్పొరేషన్ కు వెంటనే 15,000/-( వేలకోట్లు) నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈనెల 30వ తేదీన తెలంగాణలో ఉన్న దళితులంతా ఒకే తాటి పైకి వచ్చి ఇందిరా పార్కును దిగ్బంధం చేయాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఇరుగు యుగంధర్, కోంద్ర శ్రీనివాస్, మహజన మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి జ.ఎ.రాధ,వీ౹రాూ మహిళా జిల్లా కార్యదర్శి కుక్కల సుధారాణి, వెంకటలక్ష్మి, మల్లెపాక ఉమా, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు,
మీ సామాజిక ఉద్యమ నేత
దళితరత్న కోంద్ర ఎల్లయ్య మాదిగ,వీ౹రాూ జాతీయ కార్యదర్శి, డా.బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత, మహబూబాబాద్.

# మార్చి 30 న నిరాహార దీక్షను విజయవంతం చేయడం కోసం మనమంతా కృషి చేద్దాం..... మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు.

నేను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన నాటి నుండి నా నాయకత్వంలో పనిచేస్తున్న నా జాతి సోదరులందరికీ హృదయపూర్వక ఉద్యమ నమస్కారాలు తెలుపుతూ లిడిసెంబర్ 8- 2023 వ సంవత్సరంలో రాష్ట్ర అధ్యక్షుడిగా మీరంతా ఎన్నుకోబడిన నాటి నుండి మన జాతి అస్తిత్వంతో పాటు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కొరకు...




నా నాయకత్వంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మీరంతా కొన్ని కార్యక్రమాలను నిర్వహించినారు కొన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నాము...

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాకా మనం గత పార్లమెంట్ ఎన్నికలలో అనుబంధంగా పనిచేయడం జరిగింది... అప్పటినుండి వారికి అనుకూలంగా ఉన్న మాట వాస్తవం

ఐనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంఘ పరంగా గాని మన దళితులకు గాని రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదు... అలాగే మనం చేసిన కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచలేకపోయాం అనేది కూడా వాస్తవం... ఈ సందర్భంలోనే రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేను ఏదో ఒక సందర్భంలో రాష్ట్ర మంత్రులను కలిసినా కూడా అనేక సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నాను.... కానీ ఇంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వానికి వేలాది మంది జన సమూహంతో కలిసి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మన బలం మాత్రం చూపించలేక


కారణం మనం గ్రామస్థాయి నిర్మాణాలు పూర్తి చేయకపోవడం వలన... కాబట్టి ఈ 30 తారీఖున ఇందిరాపార్కు వద్ద మనంచేసే నిరాహార దీక్షలో వేలాదిమందితో పాల్గొని ఈ దీక్షను విజయవంతం చేసుకొని... మనమంతా ఏకకంఠంతో గర్జిస్తే ఆ చప్పుడు సచివాలయం అసెంబ్లీ తలుపులను బద్దలు కొట్టేలా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వం తలంచి మన హామీలను నెరవేర్చేలా ఆ వేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని మీ అందరిని కోరుకుంటున్నాను... మార్చి 30 నాటి దీక్షకు ఈరోజు నుండే ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేసి


దీక్షను విజయవంతం చేయాలి....


మనం విజయం సాధించడానికి పట్టుదల ఐకమత్యం కావాలి.....


సానుకూల దృక్పథంతో ముందుకు నడిస్తేనే విజయాన్ని చూడగలుగుతాము.

మేడి పాపన్న మాదిగ రాష్ట్ర అధ్యక్షులు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ



# కాన్సిరాం,రాహుల్ గాంధీ గారే నిజమైన రాజకీయ వారసులు: డాక్టర్ పిడమర్తి రవి



అన్వేషనేత్రం ప్రతినిధి

భారతదేశానికి కాన్సిరాం రాహుల్ గాంధీ నిజమైన రాజకీయ వారసులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు బహుజన పితామహులు మాన్యశ్రీ కాన్షీరామ్ గారి 92వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పిడమర్తి రవి గారు మాట్లాడుతూ భారతదేశంలో పేదలకు రాజకీయ వేదికలు సమకూర్చే గొప్ప నాయకులు కాన్షీరామ్ గారు మరియు రాహుల్ గాంధీ గారు మాత్రమేనని పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించడమే వారి లక్ష్యం అని అన్నారు, వారు ఇద్దరూ వారసత్వ స్వలాభ కాంక్షలు లేకుండా కేవలం ప్రజల కొరకు మాత్రమే జీవించే గొప్ప వ్యక్తులు అని అన్నారు.కాన్షీరామ్ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ మాన్యశ్రీ కాన్సిరాం గారు యువతకు ఆదర్శం అని కాన్సిరాం గారి జీవిత చరిత్ర పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్పిఐ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలిగా జీవన్ మాట్లాడుతూ దేశంలో పేదలను ముఖ్యమంత్రిలను, ఎంపీలను ఎమ్మెల్యేను చేసిన ఘనత గారికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కల గడ్డ చంద్రశేఖర్, దీపీ ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు కల్వకుర్తి శ్రీశైలం, ఉపాధ్యక్షులు ఆరెకంటి శ్రీకాంత్, రామ్మోహన్, కౌశిక్, ప్రసాద్ నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..

అన్వేషనేత్రం ప్రతినిధి



తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు..





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు













అన్వేషనేత్రం ప్రతినిధి

సంగారెడ్డిలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గారు మరియు టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు,ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు,దామోదర రాజనర్సింహ గారు, మరియు ఇతర ప్రజా ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు,దాతృత్వానికి మరియు సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని, వారితో సమయాన్ని గడపడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. గంగా--జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుంటూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..

# ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా "తెలంగాణ తల్లి"



శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ జాతి గౌరవం,ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా "తెలంగాణ తల్లి" విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారు,ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు..శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభ రోజున జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప మఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమ్మాశాస న మండలి



చైర్మెన్ శ్రీ గుత్తా సుఖేందరరెడ్డి రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి శ్రీ శ్రీధర్ బాబు మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ మంత్రి శ్రీమతి సీతక్క స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ ఇంక కొంతమంది నాయకులు అదికారులు పాల్గొన్నారు...

# పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలి

## ఫీజు బకాయిలు విడుదల చేయమంటే గాంధీ విగ్రహం కడతామనడం హాస్యాస్పదం...... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



అన్వేషనేత్రం ప్రతినిధి

పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలన్నింటినీ విడుదల చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన సమావేశంలో లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నెలనెలా విడుదల చేయాల్సినటువంటి మెస్ చార్జీలను ఎనిమిది నెలలకు ఒకసారి విడుదల చేయడం చాలా బాధాకరమని బీసీ వసతి గృహ సంక్షేమ అధికారులు అప్పులు చేసి మరీ హాస్టల్లో నడపవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. అలాగే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా మూసీ సుందరీకరణ గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో వేల కోట్లు ఖర్చు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును వదిలిపెట్టి చనిపోయిన గాంధీ విగ్రహం ఎందుకు పెడుతున్నట్లో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టేకోలు దీపేందర్, శివ మహేష్ యాదవ్ అనిల్ విక్రం రాజు సునీల్ కుమార్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కిట్లు పంపిణీ



అన్వేషనేత్రం ప్రతినిధి

భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి, సోదరభావం మరియు సేవాభావానికి ప్రతీక అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు...


# తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ శివ్‌ప్రతాప్ ప్రసంగంఇరు పక్కల శాసన మండలి చేర్మెన్ గుత్తా సుఖేందర్ రేడీ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్



తెలంగాణ పురోగతిలో ప్రతిపౌరుడు భాగస్వామి కావాలని -గవర్నర్‌లిప్రసంగించారు అదేవిదంగా
ప్రజాసంక్షేమమే లక్ష్యంగా మా పాలన సాగుతోంది-గవర్నర్
2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నాం
లిప్రపంచానికి దిక్సూచిగా తెలంగాణ మారుతోంది-గవర్నర్‌లికొనియాడారు.

# జిల్లా అధ్యక్షులకు రాష్ట్ర నాయకులకు విజ్ఞప్తి.

ఈ రోజు తుంగతుర్తి మీరా మందుల సామ్యేల్ ఇంటిపై జరిగిన దాడిని కండిస్తూ...
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్రావు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లు మీరా సామ్యేల్ గారికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ...
రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన ర్యాలీలు చేయండి...




మేడి పాపన్న
మాదిగ
రాష్ట్ర అధ్యక్షులు
మాదిగ రిజర్వేషన్
పోరాట సమితి

## ఉపాధ్యాయ ఉద్యోగ పదవి విరమణ





**నకిరేకల్ పట్టణం :-అన్వేషనేత్రం ప్రతినిధి**

నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు శ్రీ యాట మధుసూదన్ రెడ్డి గారి ఉపాధ్యాయ ఉద్యోగ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మధుసూదన్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజ నిర్మాణానికి బలమైన పునాది అని, తన సేవాకాలంలో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన వారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం పదవి విరమణ అనంతరం కూడా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షిస్తూ, ఆరోగ్యంగా సంతోషంగా జీవితాన్ని గడపాలని ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

















**నకిరేకల్ :-అన్వేషనేత్రం ప్రతినిధి**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి, వారికి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వమత సౌహార్దం, సామాజిక ఐక్యత మరియు సోదరభావం మరింత బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ, వారి అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు ద్వారా ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత మరింత పెంపొందుతాయని ఎమ్మెల్యే గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల–మాధవ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు , ముస్లిం మత పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా ఓలాంపిక్ అసోషియేషన్ అధ్యక్షులుగా గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే









**నకిరేకల్ :-అన్వేషనేత్రం ప్రతినిధి**



ఉమ్మడి నల్గొండ జిల్లా ఓలాంపిక్ అసోషియేషన్ అధ్యక్షులుగా గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా క్రీడా వర్గాలు, ప్రజాప్రతినిధులు మరియు అసోషియేషన్ సభ్యులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.. అధ్యక్షులుగా ఎన్నికైన అనంతరం నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి, యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం మరియు సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. క్రీడలు యువత శారీరక–మానసిక దృఢత్వానికి దోహదపడటంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని పేర్కొంటూ, అసోషియేషన్ సభ్యులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోషియేషన్ సభ్యులు, క్రీడా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.














అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





# మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్‌పై గంభీర్ ఆగ్రహం

భారత క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత ట్రోఫీతో ఆలయానికి వెళ్లడంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మాజీ క్రికెటర్, ఎంపీ కీర్తి ఆజాద్?పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలు చేయడం ద్వారా ఆయన తమ జట్టు ఆటగాళ్లనే అవమానపరుస్తున్నారని అన్నారు. కీర్తి ఆజాద్ చేసిన వ్యాఖ్యలకు స్పందించడం కూడా అవసరం లేదన్నారు. ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గంభీర్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు. ఇది దేశానికి ఓ గొప్ప క్షణం.

## స్పిన్నర్ వరుణ్

# చక్రవర్తి అగ్రస్థానం గల్లంతు

గతకొన్ని రోజులుగా బౌలింగ్? విభాగంలో టాప్?లో కొనసాగిన టీమ్ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అగ్రస్థానం గల్లంతైంది. ఈ టోర్నీలో పేలవ ఫామ్ కొనసాగించిన వరుణ్? రెండో స్థానానికి పడిపోయాడు. అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ ఒక స్థానం మెరుగుపర్చుకొని 753 రేటింగ్స్?తో టాప్? ప్లేస్?లోకి దూకుకెళ్లాడు. వరుణ్ 740 రేటింగ్స్?తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. గతవారం 771 రేటింగ్స్?తో టాప్?లో ఉన్న వరుణ్ ఈవారం 31 పాయింట్లు కోల్పోయాడు. దీంతో వరల్డ్?కప్ నెగ్గిన జోష్?లో ఉన్న అతడికి ఒక రకంగా ఇది నిరాశే అని చెప్పవచ్చు!టీ20 వరల్డ్?కప్ హీరో, టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ సంజు శాంసన్ మరోసారి ఐసీసీ ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఈ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కించుకున్న అతడు, తాజా ర్యాకింగ్స్?లో ఏకంగా 18 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం అతడు 637 రేటింగ్ పాయింట్స్?తో 22వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఫైనల్?లో న్యూజిలాండ్?పై హాఫ్ సెంచరీ సాధించడంతో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తన అగ్రస్థానం పదిలంగా ఉంచుకున్నాడు. అదే మ్యాచ్?లో అర్ధ శతకం చేసిన ఇషాన్ కిషన్ కూడా రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానానికి ఎగబాకాడు.టీ20 ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా యువ ఆటగాళ్ల మధ్య తీవ్ర పోటీ ఏర్పడింది. తాజా ర్యాకింగ్స్?లో 875 రేటింగ్స్?తో అభిషేక్ టాప్?లో ఉన్నప్పటికీ, 871 రేటింగ్స్?తో ఇషాన్ కిషన్ అతడికి చాలా దగ్గరగా వచ్చాడు. కేవలం నాలుగు రేటింగ్స్? దూరంలో నిలిచి రెండో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. అయితే భారత్?కు మరో రెండు నెలల దాకా టీ20 మ్యాచ్?లు లేకపోవడం వల్ల వీళ్ల పాయింట్లు అలాగే ఉండనున్నాయి. కానీ అదే సమయంలో ఇతర దేశాలు ఆయా సిరీస్?ల్లో ఆడనున్నాయి. దీంతో రానున్న రోజుల్లో ర్యాంకుల్లో మార్పులు జరిగే ఛాన్స్ ఉంది. ? సూపర్ 8లో వెస్టిండీస్? మ్యాచ్?కు ముందు శాంసన్ టీ20 ర్యాకింగ్స్?లో 65వ స్థానంలో ఉన్నాడు. అయితే ఆ మ్యాచ్?లో వీరోచిత ఇన్నింగ్స్?తో జట్టును గెలిపించిన తర్వాత అతడు ఏకంగా 25 స్థానాలు ఎగబాకి 40వ ర్యాంక్?కు చేరుకున్నాడు.



# హార్దిక్ పాండ్యాపై కేసు నమోదు..

భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాపై జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో పుణే పోలీసులకు ఫిర్యాదు నమోదైంది. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో అడ్వకేట్ వజీద్ ఖాన్ ఈ ఫిర్యాదు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం భారత జట్టు విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం హార్దిక్ పాండ్యా జాతీయ త్రివర్ణ పతాకాన్ని తన శరీరానికి చుట్టుకొని మైదానంలో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ చర్య భారత జాతీయ జెండా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ పౌరులందరికీ జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇక క్రికెట్ పరంగా చూస్తే టీ20 వరల్డ్ కప్ 2026లో హార్దిక్ పాండ్యా అద్భుత ప్రదర్శన కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ కీలక పాత్ర పోషించారు. టోర్నమెంట్ మొత్తం మీద ఆయన తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో పాటు రెండు అర్ధశతకాలు కూడా నమోదు చేశారు. ముఖ్యంగా నమీబియాపై జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో 52 పరుగులు చేసి జట్టుకు కీలక విజయాన్ని అందించారు.పాండ్యా ప్రదర్శనను గుర్తించిన ఐసీసీ అతన్ని 2026 టీ20 వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో చోటు కల్పించింది. ఇది అతని ఆల్‌రౌండ్ ప్రతిభకు మరో గుర్తింపుగా భావిస్తున్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA





# సముద్ర ఖని కార్మేని సెల్వం

నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అంటూ విలక్షణ నటుడు సముద్రఖని చెప్పే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ టీజర్, నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సవాళ్లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ కల్చర్, ఈఎంఐల భారం, క్రిఎ÷–టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మధ్యతరగతి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇందులో అర్థవంతంగా చూపించారు. సముద్రఖని తన కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో 'రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి? డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి' అని సముద్రఖని చెప్పే డైలాగ్ నేటి వినియోగదారి తత్వానికి అద్దం పడుతోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ విలువలతో రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# ఓటిటిలోకి బార్డర్-2

బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన భారీ యుద్ధ చిత్రం 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లను సాధించి ప్రస్తుతం ఓటీటీ విడుదలకు సిద్ధమవుతోంది. 1997లో వచ్చిన క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్'కు సీక్వెల్‌గా, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జనవరి 23న థియేటర్లలో విడుదలై సుమారు రూ. 480 కోట్లకు పైగా వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం తర్వాత, ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్ నెట్‌ప్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం మార్చి 20 నుంచి నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1971 భారత్–పాక్ యుద్ధం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి కీలక పాత్రల్లో నటించి మెప్పించారు.





# ఓటిటిలోకి రవితేజ భర్త మహాశయుకలు విజ్ఞప్తి

మాస్ మహారాజా రవితేజ హీరోగా తెరకెక్కిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు' చివరకు ఓటిటిలోకి వచ్చేసింది. దర్శకుడు కిషోర్ తిరుమల రూపొందించిన ఈ సినిమాలో హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి నటించారు. ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్స్ సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా రవితేజ స్టైల్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉండటంతో ప్రేక్షకులు సినిమాను బాగా ఆదరించారు. మాస్ మహారాజా గత కొన్ని సినిమాలతో పోలిస్తే ఈ సినిమా థియేటర్లలో మంచి రన్‌ను నమోదు చేసింది. అయితే థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టింది. ఇతర సినిమాలు తక్కువ సమయంలోనే ఓటిటిలోకి వస్తున్న నేపథ్యంలో 'భర్త మహాశయులకు' మాత్రం ఆలస్యంగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటిటి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్ జిఇఇ5 సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని తెలుగు మాత్రమే కాకుండా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434